తెలంగాణా ఒడంబడికపైనే సంతకం చేయలేదు. కాంగ్రెసు నాయకులే మంత్రులే కలిశారు. సంతకాలు పెట్టమన్నారు. అది అమలు చేయవలసింది కాంగ్రెసువారే. పోచంపాడు ప్రాజెక్టుకు ప్రణాళికా సంఘం వద్దకు ప్రాంతీయ సంఘంవారు రాయబారంపంపుదామనుకున్నారు. పోచంపాడు ఒక ప్రాంతానికి చెందినదికాదు. ఆంధ్రదేశానికి అంతకీ చెందినది. మనలోఅంతా వెడదం పదండి అన్నారు. నేను, శ్రీ పిల్లలమర్రి, శ్రీ బాలకొండరంగారెడ్డి వెళ్ళాము. నాగార్జునసాగర్‌కోసం కూడా మన్నవు వచ్చావుకదా అని శ్రీ త్రివేది అన్నారు. మాకు [illegible]ము, వెరువు గర్భములుకాని భూములు వెరువు గర్భములుగా ప్రకటించుట, పంపకశ్రేయస్సునకై గ్రామములలో తరతరముల నుండి యేర్పరచబడిన గ్రామ నత్తములను, గోభూములను, స్మశానములను, స్వార్థపరులు లంచ ధనికులకు పట్టాలివ్వడము, పేదరైతుల భూములను యిరుగు పొరుగు వున్న భూస్వాముల భూములలో కలిపివేయడము బావుల పలవుక్షములను వదలివేయడము, జరిగినది. ఇందువలన ఏర్పడిన సమస్యలను పరిష్కరించుట ప్రభుత్వముయొక్క విధియని తెలుపుచూ, ప్రభుత్వము తీసుకున్న క్రింది సూచనలను పరిశీలించి అమలు జరిపి, న్యాయము కలుగజేయవలయునని కోరుచున్నాము: (ఎ)—ప్రస్తుత చట్టప్రకారము రైతులు తమకు కలిగిన అన్యాయములన్నీ ప్రభుత్వమునకు నివేదించుకొనుటకు కాలాతీతమైనందున ఆవకాశము లేదు. కనుక ప్రభుత్వము మరల అన్యాయము జరిగిన రైతులకు తమ తమ సమస్యలు పరిష్కరించి న్యాయము కలుగజేయవలయునని తెలుపుకొనుటకు గడువు పొడిగించవలయును. (బి) రైతులు తమ అర్జీలు స్థానిక తహసిల్‌దార్‌వారి కార్యాలయములో అందజేయ వసతులు కలిగించవలయును. (సి) పిమ్మట తకరార్లుకల భూముల విషయంలో ప్రభుత్వము స్థానిక సర్వే డిపార్టుమెంటుద్వారా పునర్విచారణ జరిపించి పరిష్కరించవలెను. (డి) కమ్యూనల్ లాండ్సు (గోభూమి, గ్రామ కంటము, స్మశానము) ఎంతటి బలవంతులు పట్టాలిచ్చియుండినను ప్రభుత్వము శ్రద్ధ వహించి సదరు పట్టాలను రద్దుచేసి స్వయముగా పరిష్కరించవలయును. (ఇ) దేవాదాయ, ధర్మదాయ, యినాం భూముల విషయములలో దేవుని తరపున ప్రభుత్వము వారే వారసుడుగా భావించి కృషి చేయవలయును. (ఎఫ్) దేవాదాయ గ్రామములలో రైతులకు, దేవునికి, చట్టరీత్యా ఏర్పరచబడిన నిష్పత్తి ప్రకారము భూములకు పట్టాలివ్వవలయును. (జి) దేవాలయములు లేకుండా దేవాలయ పేరుతోవున్న భూములు సాగు చేయుచున్న రైతులకే సదరు భూములకు పట్టాలిచ్చి, సదరు భూములపై వచ్చు రెవిన్యూ ఆదాయము దేవాదాయ ధర్మాదాయ నిధికి జమకట్టుకోవలయునని కోరడమైనది.

(2) ఎస్టేట్లు ఇనాములు రద్దుపరచి, రైత్వారీగా మార్చు చట్టములు అమలుపరచు విధానమునందు కమతముల పొడుగులు విషయములో, కోరలేవిన్ విషయములో రైత్వారీ పట్టాలు మంజూరు చేయు విషయములో అక్రమాలు, అన్యాయాలు, అవకతవకలు విస్తారంగా జరిగినవి. సర్వే సెటిల్‌మెంటు డిబ్బంది లోపముల వల్లను, రైతులకు చట్టములలో యాపాందించబడిన క్లిష్టమైన పద్ధతులు తెలియక సకాలములో తమ హక్కులను లక్షించుకొనలేక ఇబ్బందులకు గురైనారు. ఈ ఇబ్బందులను, అన్యాయాలను తొలగించుటకు ప్రస్తుతపు చట్టములలో సౌలభ్యముగాని, అస్కారముగాని లేనందున ప్రభుత్వ విధానం మారాలి. అది పూర్తంత పంకు ప్రాంతీయ అసమానత్వం అర్థిక క్లిష్టతల, పరిణామ దినదిన ప్రవర్ధమానమవుతూనే ఉంటుంది. దీనికి పరిష్కార మార్గం ఒక తీవ్ర ప్రజా విప్లవమే. పరిగా వెళ్లవలసిన వారిని తప్పుదారిన పట్టించవచ్చు. క్లిష్టత, పరి క్లిష్టతరమవుతున్న సందర్భమిది. 20 పిండ్లుగా కాంగ్రెసుప్రభుత్వం అవలంబించిన రాజకీయ ఆర్థిక అస్యవస్థ విధానమే ఈ పరిస్థితికి మూలం. ఇది తల్లక్రిందులు కావాలి. ఈ పరిస్థితిలో నిర్మాణాత్మక పరివర్తన అసాధ్యం. 10 వేలమందికి ఉద్యోగాలు ఇవ్వాలంటే దివాళ తీసిన చోట డబ్బు ఎలా ఉంటుంది? పోచంపాడు పూర్తి చేయాలంటే 50 కోట్ల రూపాయలు ఎవరు ఇస్తారు? పైనుంచి క్రింది దాకా పరిస్థితి పూర్తిగా మారినప్పుడు దేశం బాగుపడుతుంది.

శ్రీ జిన్నా మల్లారెడ్డి (పి.డి.పి.): ఈ ఆందోళన బాధ్యత ఎవరికి వారు తమదికాక ముఖ్యమంత్రిమీద వేయడం సరికాదు.

గౌరవ సభ్యులతోనూ అందరితోనూ ఆని శ్రీ తరిమెల నాగిరెడ్డి అన్నారు. శ్రీ జిన్నా మల్లారెడ్డి తాము మొదట బద్ధ తెలంగాణా వాది అయినా విశాలాంధ్రవల్ల మేలు జరుగుతుందని ఆశించామని, తెలంగాణా సంక్షేమం సరిగా పట్టించుకోనందువల్ల అనుకున్న పనులు, ఉద్యోగాలు సరిగా నిర్వహించబడలేదన్నారు. ఈ అంద ళనకు నిరుద్యోగం. నీటివనరులకొరత ఉద్యోగుల ఏకీకృత జాబితా తయారు కాకపోవడం, ఆంధ్ర అధికారుల బద్ధ విరుద్ధత్వము అన్నారు. తెలంగాణాలో ఉపాధ్యాయ శిక్షణ కేంద్రాలు సత్వరమే వృద్ధి చేయాలని అది వేరే ఉంటే సమస్య వచ్చేది కాదన్నారు.

మాలె వెంకటనారాయణ

ప్రభుత్వం లెక్కలప్రకారం ఆంధ్రతోటాటు తెలంగాణాకూడా అన్నిరంగాలలోను అభివృద్ధి చెందినట్లు పుష్టిగానుంటోంది, కాంగ్రెసు సభ్యుడు శ్రీ మాలే వెంకటనారాయణ రాష్ట్ర శాసన పత్రలో నిన్న శ్రీ లచ్చన్న ప్రతిపాదించిన తీర్మానంపై చర్చను కొనసాగిస్తూ వేమ చెప్పారు.

సర్వీసుల విషయంలో, అఖిలపక్ష ఒప్పందంపై సంతకాలు పెట్టినవారు బాధ్యతతో వ్యవహరించాలిగాని రోజుకొక విధంగా ప్రకటనలు చేయడం తగునా? శ్రీ బ్రహ్మానందరెడ్డి రాజీనామాచేస్తే మీరు ఏమైనా నిర్వహించగలరా? నిన్ననే ఎచ్చాన తీర్మానాల విషయంలో అలుకు చేలిపోయుందిగదా? అని ఆయన ప్రశ్నించారు.

ఈ సమయంలో శ్రీ లచ్చన్న జోక్యం చేసుకుంటూ, "కాంగ్రెస్‌లోనే ఒక వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయమన్నాముగాని, మేము నిర్వహిస్తాము అనిఅనలేదు" అన్నారు. గౌరవ సభ్యులు చెప్పింది సరిగా విని మాట్లాడాలని ఆయన చెప్పారు. ఆ తర్వాత శ్రీ మాలే వెంకటనారాయణ ప్రసంగించినప్పుడు కూడా కొందరు సభ్యులు అభ్యంతరాలు తెలిపారు.

శ్రీ నరసింహారెడ్డి (మార్కిస్టు) ప్రసంగం లేదని, విద్యామంత్రి చెప్పారు.

ఐదు ప్రాంతాల ఆంధ్రుల శ్రేయస్సు

(1 వ పేజీ తరువాయి)

సూచన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఆయన అన్నారు.

తమిళనాడులో 1967లో అధికారంలోకివచ్చినది డి.ఎం.కె. ప్రభుత్వంసంవత్సరం తిరిగేలోగా ప్రపంచ తమిళమహాసభ జరిపినప్పు దురాక్రమణ ప్రభుత్వం తెలుగు మహాసభ జరుపడానికి చాలా సంవత్సరాలు తీసుకోవడం ఏమిటని శ్రీ వెంకటేశం అడిగారు.

ప్రక్కరాష్ట్రంవారు జరిపారుగదా అని తొందరపడి ఆంధ్రప్రదేశ్‌కూడాచేస్తేవారిని చూచి అనుసరించినట్లుగానే ఉంటుందిగానీ ప్రత్యేక ఉండదని, అందుకు కొంత సమయం పడుతుందని మంత్రి నరసింహారావు చెప్పారు.

ఆకాశవాణి ప్రసారాలు

విదేశాలతోఉన్న ఆంధ్రులు తెలుగు భాషలో ఆకాశవాణి ప్రసారాలను గురించి పదే పదే కోరుతున్నారని, ఈ విషయంలో ప్రభుత్వం తగు ఏర్పాటు చేయడం భావ్యమని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య డాక్టర్ టి.ఎస్. మూర్తి శ్రీపూలసుబ్బయ్య, శ్రీ స్వర్ణ వేమయ్య ప్రభృతులు కోరారు.

ఈ విషయంలో ఆకాశవాణి వారితో రాష్ట్ర ప్రభుత్వం సంప్రతింపులు జరుపుతున్నదని విద్యామంత్రి చెప్పారు.

విద్యకు సంబంధించిన తరగతులలో మలేసియాలో ఆంధ్రులకోసం ఏటా ఎడిసీట్లు ప్రత్యేకంగా కేటాయించాలని ఛీఫ్, హైదరాబాద్, విజయవాడ, మద్రాసు ఆకాశవాణి కేంద్రాలనుంచి తెలుగు ప్రసారాలు ఎక్కువగా జరిపించాలని అంతర్జాతీయ ఆంధ్ర మహాసభ జరిపించాలని, మలేసియాలో ఉన్న ఆంధ్రసంఘంవారి గ్రంథాలయంకోసం తెలుగు పుస్తకాలు పంపాలని, తెలుగు చలనచిత్రాలు మలేసియాకు పంపాలని సూచించడం జరిగింది.

ఈ ఆయుధ కోర్కెలను, తెలుగు పుస్తకాలు పంపించడం గురించి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటని ఆ పుస్తకాలు పంపడం జరుగు తున్నదని మిగిలిన నాలుగింటి విషయంలో ఆయా ప్రభుత్వ శాఖలతో సంప్రతింపులు జరుగు తున్నాయని విద్యామంత్రి పేర్కొన్నారు.

బహుదూరాన ఎక్కడోఉన్నవారికి లూ న్న కోర్కెలను ప్రభుత్వం యింతవరకు నెరవేర్చలేకపోవడం ఏమిటని శ్రీ వివాశాల శ్రీనివాస్. విద్యాబోధన విషయంలో సీట్లు కేటాయించడం కోసం కొంత ఆలస్యం కావచ్చును గాని మిగిలినవి తేలికగా చెయ్యవచ్చుగదా అని శ్రీపూలసుబ్బయ్య అడిగారు. ప్రభుత్వం కాయశక్తులు అవసరమైన చర్య తీసుకుంటుందని సభ్యుల ఆందోళన పడనవసరం లేదని, విద్యామంత్రి చెప్పారు.

(స్వ. వి) కృత్రిమ పశు గర్భోత్పత్తి కేంద్రం

పీపుల్లి, మార్చి 8— ఈ నెల 3, 4 తేదీలలో పీపులుపల్లి పంచాయితీ సమితి స్థానిక సంఘముల సమావేశములు శ్రీ బి. కృష్ణమూర్తిరాజు అధ్యక్షతన జరుపబడినవి. కృత్రిమ పశుగర్భోత్పత్తి కేంద్రమును పీపులుపల్లిలోను, దాని ఉప కేంద్రమును కోనూరులోను ఏర్పాటు చేయుటకును ఖర్చు 10 వేల రూపాయలు స్థానిక సంఘము వారు మంజూరు చేశారు.

హరిజనులకు తళ్ళస్థలాలు

అమలాపురం, మార్చి 8: గాంధిజీ శతజయంతి సందర్భంగా తూర్పుగోదావరిజిల్లా అమలాపురంతాలూకా ఎ.వేమవరపాడు హరిజనులకు ఇళ్ళస్థలాలుపట్టాయిస్తారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ ఎన్. రామభద్రరాజు అధ్యక్షత వహించారు.

తహసిల్దార్ శ్రీ బి. గోపాలరావు రెవిన్యూ యిన్‌స్పెక్టర్ ప్రభృతులు పాల్గొనారు.

పైనా సైన్యాల యుద్ధ సన్నద్ధత

పెకింగ్ రేడియో వెల్లడి: రష్యా దాడికి నిరసనగా ప్రదర్శనల కొనసాగింపు

టోక్యో, మార్చి 8:

రష్యా-చైనా సరిహద్దులో వారం రోజులక్రితం సాయుధ సంఘర్షణ జరిగినందువల్ల చైనీస్ సైనికదళాలు యుద్ధానికి సన్నద్ధమవుతున్నవని పెకింగ్ రేడియో తెలియజేసింది.

చైనా పదాతి దళాలు, నౌకా దళాలు, విమాన బలం యావత్తు యుద్ధానికి సన్నద్ధమవుతున్నాయి.

విద్రోహకరమైన సోవియట్ రివిజనిస్టు మూకలు చైనాపై దండయాత్ర కొనసాగించడానికి సాహసిస్తే అలాంటి [illegible] తుంది ముట్టిస్తామని పెకింగ్ రేడియో ప్రకటించింది.

26 కోట్ల మంది చైనా ప్రజలు, సైనికులు దేశ వ్యాప్తంగా ఉన్న నగరాలలో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరపాలని ఈ రేడియో తెలిపింది.

రష్యా నుంచి రాగల ఎలాంటి దాడినైనాసరే ఎదుర్కొని పవిత్రమైన తమ భూభాగాన్ని అక్రమించడానికి దేశంలోని శ్రామిక వర్గం యావత్తు అప్రమత్తంగా ఉన్నదని పేర్కొన్నది.

గత అదివారం నాడు చైనాపై రష్యా జరిపిన సాయుధ కవ్వింపు చర్య పట్ల, చైనా విస్తృత ప్రజాభీకరం పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరుపడం ద్వారా నిరసన తెలియ జేశారు.

నిన్న ప్రజలు, సైనికులు మెథపుంగ్ నూపోలీ—టుంగ్ శ్రామిక వర్గ ప్రధాన కార్యాలయాన్ని పటిష్ఠం చేయడానికి సన్నద్ధమై వెళ్లారట, శత్రు దాడిని నాశనం చేయడానికి సిద్ధమవుతున్నారని పెకింగ్ రేడియో తెలిపింది.

ఇండోనేసియాలోని ఆసియా—ఆఫ్రికా ప్రజల సంఘీభావ సంస్థ మొన్న ఒక ప్రకటన చేస్తూ ప్రపంచాధిపత్యాన్ని పంచుకొనడంలో అమెరికా సామ్రాజ్యవాదంతో మరింతపాత్రు కుదుర్చుకొనడానికి నాందిగా రష్యన్లు గతఆదివారం నాడు చైనా సరిహద్దును అక్రమించి దాడిచేశారని పేర్కొన్నది.

చైనాసరిహద్దుపై దాడిచేసిన రష్యా, తిరిగి చైనాకు సరిహద్దులో పంపడం బందిపోటు దొంగతనానికి పరిపుష్టమైనది ప్రపంచవ్యాప్తంగాను, ప్రధానంగా వియత్నాంలోనూ అమెరికా సామ్రాజ్యవాదం దురాక్రమణ కొనసాగిస్తూ రష్యన్లు బందిపోటు తర్కాన్ని పట్టిస్తున్నారని వివిధ దేశాలలో ఉన్న అభివృద్ధిని నిరోధకులతో చేతులు కలిపి జాతీయ విమోక్తి ఉద్యమాలను అణచి వేయడం రష్యన్లు ఉద్దేశమని ఈ కిస్తి పేర్కొన్నది.

రష్యా దాడికి నిరసనగా చైనా నగరాలలో గత అయిదు రోజులుగా ప్రదర్శనలు కొనసాగుతున్నవి. చైనా పత్రికలు, వార్తా సంస్థలు, రేడియోలు రష్యా వ్యతిరేక ప్రచారాన్ని మున్నెన్నడూ లేని విధంగా తీవ్రతరం చేశాయి.

మాస్కోలో కూడా నిన్న చైనా వ్యతిరేక ప్రదర్శన జరిగింది.

చైనాలోకల్లా పెద్దనగరమైన షాంఘైలో నిన్న 60 లక్షల మంది ప్రజలు రష్యా వ్యతిరేక ప్రదర్శన జరిపారని షాంఘై రేడియో ప్రకటించింది.

చైనా పత్రికలన్నీ, ఈ ప్రదర్శనల వార్తలకు పతాక శీర్షికలు పెడుతున్నాయి.

రివిజనిస్టు నాయకత్వం పట్ల రష్యన్ ప్రజలలో పెరుగుతున్న వ్యతిరేకతను ప్రక్కదారులు పట్టించడానికి సోవియట్ రివిజనిస్టు నాయకత్వం సరిహద్దు లాగాదాను సృష్టించినదని నవచైనా వార్తా సంస్థ విమర్శించింది.

———o o———

వంశధార నిర్మాణావశ్యకత

శ్రీ కింజరపు కృష్ణమూర్తి వివరణ

హైదరాబాద్, మార్చి 8: వంశధార ప్రాజెక్టు నిర్మాణం విషయం బడ్జెట్‌లో పేర్కొనబడలేదని, ఎలాంటి కేటాయింపులు లేనందువల్ల గ్రామీణ ప్రజలు బాధపడగలరని ముఖ్యమంత్రికి సమర్పించిన వినతి పత్రంలో శాసనసభ్యులు శ్రీ కింజరపుకృష్ణమూర్తి పేర్కొన్నారు.

శ్రీకాకుళం జిల్లా ఆంధ్రదేశంలో ఒక వివరమే ఉన్నది. నాగావళి, వంశధార మహానదులనయా బాహుబలంటినదులు ఆనేకంఉన్నాయి అభివృద్ధి చేయని కలిగించవట్లు లేవు ఉంది. అనేకమైన నదులు ఉన్న వాటి ఫలితాలు అనుభవించడం స్థితిలో శ్రీకాకుళం జిల్లా లేదు. అంటేగాడు. సాంఘికంగా ఆర్థికంగా విద్యా విషయాలకంగా ఆ జిల్లా వెనుకబడి ఉంది. మూడు పంచవర్ష ప్రణాళికలు పూర్తి అయినా పరిస్థితి అదే ఉన్నదని ఆయన తమ ప్రసంగం ముగించారు. కొమ్మారెడ్డి సూర్యనారాయణ ఎం. పి. శ్రీ అబ్బూరి కృష్ణారావు ఎం. ఎల్. ఎ. శ్రీ కె. శ్రీనివాసరావు ప్రభృతులు పాల్గొనారు.

సమితి ఔదార్యం

భూజిఏయ, మార్చి 8: మాజిబీడు పంచాయితీ సమితి గ్రామమైన అగిరిపల్లిలోని శ్రీ శోభనాచలస్వామి వారి దేవస్థానమందు జరిగిన నవగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమములకు వచ్చిన ముందుగల దేవస్థానము నౌకరుఅయిన బొట్లాసుబ్బయ్యను స్వామి భక్తుడైన హరిదాసును పాల్గొనవేసినారు. పై వ్యక్తుల మరణమునకు సమితివారు ప్రగాఢ సంతాపము తెలుపుతూ ప్రభుత్వము వెంటనే దేవస్థానము నౌకరు అయిన శ్రీ బొట్లా సుబ్బయ్య కుటుంబమునకు తగు ఆర్థిక సహాయము చేయుటకు కోరుచూ ఆ నిధులనుండి నూరు రూపాయలు యిచ్చుటకు కృష్ణాజిల్లా కలెక్టరువారు అనుమతి ఇవ్వవలసినదిగా కోరుటకు ఆమోదించారు.

ఎలుకల నిర్మూలన

గన్నవరం, మార్చి 8: కృష్ణా జిల్లా గన్నవరం తాలూకా ఆళ్ళూరు గ్రామంలోఎలుకల నిర్మూలనా కార్యక్రమానికి సమితి అధ్యక్షులు డాక్టర్ సి. ఎల్. రాయుడు ప్రారంభోత్సవం జరిపారు. ఈ విధంగా కేంద్ర ప్రభుత్వం తలపెట్టి చేసింది. గన్నవరం బ్లాకులోని లక్ష ఎకరాలలో జింక పొగాయిడ్ రసాయనం ఎలుకల నిర్మూలనకు ఉపయోగిస్తారు.

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ టి. సత్యనారాయణ జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఎం. అప్పలనాయుడు ప్రత్తి అసిస్టెంటు విస్తరణ అధికారి శ్రీ ఎల్. పరమేశ్వరరావు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయినారు.

ఉస్మానియా సిబ్బంది కరవుభత్యం

సగం సగముగా యివ్వాలని ఉపసంఘం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: ఉస్మానియా విశ్వవిద్యాలయ సిండికేట్ ఉపసంఘంవారు డాక్టర్ ఎస్. ఎ. మన్నాన్ అధ్యక్షతన యూటీవల సమావేశమైనారు. ఉద్యోగులకు యిటీవల మంజూరు చేసిన కరువు భత్యం (రూ 6, 11) 50 శాతం నగదు రూపంలో చెల్లించాలని మిగిలినది ప్రావిడెంటు ఫండు ఖాతాలో జమ చేయాలని తీర్మానించారు. విశ్వవిద్యాలయ విరాళాల సంఘం అధ్యక్షునిగా పంచి జాబు వచ్చిన తరువాత యు. జి. సి. వేతనపు స్కేళ్ళను పెన్షను లభించే సర్వీసులుగా మార్చు చేయాలని, గ్రాట్యుయిటీ ప్రయోజనాలు ఉండాలని అన్నారు.

లాబరేటరీ—అటెండర్లు, బుక్ బైండర్లు మొదలయిన వారి వేతనపు స్కేళ్ళ పునర్వ్యవస్థీకరణపై ఉపసంఘం నిర్ణయాలు చేశారు. రు. 60—80లో గరిష్ఠస్థానంకి చేరిన వారికి రు 80—135లు యివ్వడం జరుగుతుంది.

మరికొన్ని ముఖ్యనిర్ణయాలు: వచ్చే సిండికేటు సమావేశంలో విడుదలకు 1958 బకాయిలను బారలు చేస్తారు. ఇళ్ళకు సంబంధించిన బిల్లులు వెయిటింగ్‌లిస్టులోవున్న ఎస్. టి. సి.ఎ., జూనియర్ గుమాస్తాల రెన్యువల్ గేమ్‌లకు తుది అనుమతి తీసుకుంటారు.

ఈ నెల రెండవ వారంలో సిండికేటు సమావేశం జరిగినప్పుడు ఇతర కోర్కెలను పరిశీలిస్తారు.

———:o:———

తెలంగాణా ఆందోళన

నగర ఎస్.ఎస్.పి. సూచన

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: ముఖ్యమంత్రిపై ప్రజలు విశ్వాసం కోల్పోయారుగనుక, గవర్నరు వెంటనే ముఖ్యమంత్రిని బర్తరఫ్ చేయాలని సంయుక్త పోరాటపార్టీ సిటీకమిటీ మొన్న గట్టిగా కోరింది.

శాంతి భద్రతలను కాపాడటంలో, ముఖ్యమంత్రిపూర్తిగా విఫలంయ్యారని పై పార్టీ కమిటీఅధ్యక్షుడు పేర్కొన్నారు. ప్రజలనుంచి అదనపు సైన్యం సహాయం కోరి తీసుకున్నారు. దీన్ని బట్టి ముఖ్యమంత్రిపై వుంచబడిన విశ్వాసం పటాపంచలు అయిందని రేపటిరోజుల్లో అవుతున్నది. ఆంధ్రతెలంగాణాఉభయ ప్రాంతాలప్రజల మధ్య సౌభ్రాతృత్వం పునరుద్ధరించుటకు తెలంగాణా సమితులు, సంఘాలు, సహకార సంఘాలు, స్టోర్సు, సంఘాలు అయా జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా దరఖాస్తులు కోరబడుతున్నాయి. పంచాయితీ సమితులలో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లు కా

వాయిదాల చెల్లింపుపై ట్రాన్‌సిస్టరు

ప్రపంచ ప్రఖ్యాత సేవల్ టీలెక్స్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నెలకు రు. 10 వంతున చెల్లించు పద్ధతిపై పొందండి.

TELE-CENTRE (AP-10)
P. B. 1484, Delhi-6.

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సాతో చికిత్సను పొందండి -శస్త్రచికిత్స అవసరములేదు!

DOL-322-TEL

మిషనరీ అమ్మకము

మంచి స్థితిలోవున్న ఇంగ్లీషు రూపీ 25 హెచ్. పి. ఇంజను, రష్యన్ 14 హెచ్. పి. ట్రాక్టరు, ఇండియన్ ట్రెయిలర్ మరియు యితర ఉపకరణములు విక్రయించబడును. వివరములకు చెంగల్వ జగన్నాథరావు, లెక్కరి (ఎ. పి.) వారిలో సంప్రదించ గోరడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖ డైరెక్టరు కార్యాలయం, హైదరాబాదు

ప్రకటన

రాష్ట్రంలోని పట్టణప్రాంతాల (అంటే ఆంధ్ర ప్రాంతంలోని మునిసిపాలిటీలు, తెలంగాణా ప్రాంతంలోని సిటీ మునిసిపాలిటీలు హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ లోనూ: గ్రామప్రాంతాలు (అంటే పంచాయతీ సమితులు) లోనూ 1969—70 సంవత్సరానికి ఏజెంట్లుగా నియమించబడదగు కారకు పుస్తక విక్రేతలు, ప్రచురణ కర్తలు, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, ఉపాధ్యాయ సంస్థలు, సంఘాలు, స్టేషనర్లు, పాఠశాల సహకార స్టోర్సు, సహకార సంఘాలు, స్టోర్సులు మంచి అయా జిల్లా విద్యాశాఖాధికారుల ద్వారా దరఖాస్తులు కోరబడుతున్నాయి. పంచాయితీ సమితులలో బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసర్లకు

విజయవాడ దుర్గా భవన్‌లో జరుగుతుంది.

* * *

విజయవాడ కేరళ సంఘం సర్వసభ్య సమావేశం మార్చి 9 సాయంకాలం 5—30 గంటలకు రామమోహన్ గ్రంథాలయం హాలులో జరుగుతుంది.

వెజిటబుల్ ఆయిల్ టాంకు వాగనులమీద డెమరేజి ఛార్జీలు

1969 ఏప్రిల్ 1 వ తేదీనుండి దక్షిణ రైల్వేమీది స్టేషనులందు లోడింగుకు సప్లయిచేయుబడు వెజిటబుల్ ఆయిల్ టాంకువాగనుల మీద డెమరేజి ఛార్జీలు వర్తించవు. ఉచితంగా యివ్వబడు కాలవ్యవధి తరువాత ప్రతిగంటకు లేక అందులోని విభాగమునకు టన్ను ఒకటికి లేక అందులోని విభాగమునకు సరాసరి 30 పైసలవంతున, వాగను మీద గుర్తింపబడిన క్యారింగ్ కపాసిటీ ననుసరించి, డెమరేజి లెక్కించి విధింపబడును.

2. సరకు దింపుకొనుటకై నిలిపియుంచుకొనబడిన వెజిటబుల్ ఆయిల్ టాంకు వాగనుల విషయములో కూడా ఉచితము యివ్వబడుకాలము ముగిసిపోయిన తరువాత ప్రస్తుతపు డెమరేజీరేట్లు ఛార్జి చేయబడును.

మద్రాస్—3.
తేది: 1—3—69.

చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంటు.

సవ్యమైన పెంపకానికి రక్తి బోర్నవిటా శక్తి!

ఎదిగే వయసులోని చదువుకొనే పిల్లలకు రోజువారీ భోజనంవలన చేకూరే శక్తి చాలదు. వారికి కలిగే శక్తి అంతా చదువుల్లో అటలల్లో హరింపు అయిపోతుంది. పిల్లల సవ్యమైన పెంపకానికి సరిమైన పోషణకు అధిక శక్తి చాల అవసరం. తగిన శక్తిని సమకూర్చేందుకు వారికి ప్రతిరోజూ బోర్నవిటా ఇవ్వాలి. బోర్నవిటాతో పిల్లలు ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉండగలరు.
రుచికరమైన శక్తి పోషకమైన బోర్నవిటా కోకో, పాలు, మాల్ట్, పంచదారల సంతులిత మిశ్రమము, మరి దీనిని తయారుచేసేవారు—క్యాడబరిస్

శక్తి, ఉత్సాహం-మరియు రుచికోసం రోజుకొకసారి బోర్నవిటా!

Bensons/0391 TEL

[illegible] 60 పైసలకన్నా [illegible]
మరో 40 పైసలకు కూడా దొంగిలించి [illegible] మని అంగీకరించారు.

———:o:———

నాన్ ముల్కీ ఉద్యోగులకు రక్షణ

ఉపాధ్యాయుడు లలితేశ్వరం

విజయవాడ, మార్చి 8: విజయవాడ జాతీయోపాధ్యాయ సంఘం కార్యవర్గం శ్రీ ఎం. లక్ష్మయ్యఅధ్యక్షతనసమావేశమై ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుండి తెలంగాణా లభివృద్ధి చెందుతున్నదని, తెలంగాణా ప్రజలు ఉద్యోగులను ఆంధ్ర ప్రాంతానికి తరలించారని, అక్కడనే రక్షణలు కల్పించి నాన్ ముల్కీ ఉద్యోగులకు అన్యాయం వచ్చాని కోరుతూ తీర్మానించారు.

నాన్ ముల్కీ ఉద్యోగులకు తెలంగాణాలో జరిగిన అన్యాయానికి తగిన ఎదురుగా చెల్లించాలని, తెలంగాణా ఉపాధ్యాయ, ఎన్. జి. వోల సంఘములు వారుకులు ఆంధ్రుల వ్యాపారాలు భంగం కలగకుండా పత్రికా ప్రకటనలు చేయాలని ఆ తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

తెలంగాణా ఆందోళన సందర్భంగా జరిగిన సమ్మెకు దినాలకు ది 29—1—69 నుండి 16—2—69 వరకు వచ్చిన లోటు జీతాలను కండోన్ చేయవలసిందిగా డి. ఇ. వో. గార్లకు డి. పి. ఐ. గార్లు కోరుతూ ఏలూరు తీర్మానం చేశారు.

ఉద్యోగుల జీతంలో మినహాయించిన ఏ. పి. ఎస్.ను పూర్వపు జి.వో. ప్రకారం మార్చి నెలలో యిప్పించ వలసిందిగా కోరుతూ తీర్మానించారు. ముస్లిం పాఠశాలలకు శుక్రవారం సెలవు దినముగా ప్రకటించ వలసిందిగా కోరుతూ ఏలూరు తీర్మానం చేశారు.

———:o:———

ఎమ్. సి. యస్. సేవాదళం కొత్త కార్య వర్గం

విజయవాడ, మార్చి 8: యం. సి. యస్. సేవాదళం సర్వసభ్య సమావేశము శ్రీ దాసరి దుర్గాప్రసాదరావు అధ్యక్షతన ఫిబ్రవరి 2వ తేద

గంటల పంచాంగం

శ్రీ శోభకనామ సం. ఫాల్గుణ బ. షష్ఠి 1969 సం. మార్చి 9 ఆదివారం సూ: షష్ఠి : తె. 4.20, విశాఖ: రా. 8.45, వర్జ్యం: రా. 12.33 మొదలు 2.4 వరకు.

1969 సం. మార్చి 10 సోమవారం సూ: సప్తమి : రా. 2.19, అనూరాధ : రా. 7.30, వర్జ్యం : రా. 12.46 మొదలు 2.16 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
నరాయణము పరమధర్మ సథములు కెల్లన్
(సుభాషితము)

శ్రీ శోభకనామ సం. ఫాల్గుణ బ. షష్ఠి
ఆదివారం

కృష్ణా - గోదావరి జలాల సమస్య

కృష్ణ గోదావరి నదీజలాల సమస్యను కేంద్ర ప్రభుత్వం అదేపనిగా నానుస్తూ ఉన్నందు వల్ల ఎటువంటి ప్రయోజనమున్నూ కనిపించడంలేదు. పైగా అందుమూలంగా కొత్త తగాదాలు తలఎత్తుతున్నాయి. ఈ వివాదాన్ని అంతర్రాష్ట్ర నదీ జలాల చట్టం కింద ట్రిబ్యునల్‌కు నివేదిద్దామనుకొన్నప్పుడు, అదీ త్వరగా చేసెయ్యడం మంచిది. అయితే ఇప్పటికూడా తగాదాలు రావడం విచిత్రంగా సేగాక విపరీతంగా కనిపిస్తున్నది. రెండు నదుల జలాలను గురించి తగాదా [illegible] తెలిసినట్లు [illegible] న్నారు.

వాస్తవ ప్రణాళికలో రాష్ట్రాలకు 3000 కోట్లు కేటాయింపు సరిపోదని తాము కేంద్రానికి తెలిపినట్లు శ్రీ జ్యోతి బసు చెబుతూ మారుతున్న రాజకీయ వాతావరణంలో రాష్ట్ర ప్రభుత్వాలు శేషమైన బాధ్యతలు నిర్వహించవలసివున్న దృష్ట్యా ఇతోధికంగా నిధులు అవసరమని పేర్కొన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 8 : ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నిన్న రిజర్వు బ్యాంకు డైరెక్టర్లతో చర్చలు జరిపారు.

ఆర్థిక విధానాలపై యీ చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది. సమావేశంలో రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎల్. కె. యూ, ఉప గవర్నర్‌లు పాల్గొన్నారు.

రూ. 5 లక్షలు స్వాహా చేసిన ప్రజానాయకుడు!

("ప్రత్యేక విలేఖరి")

విజయవాడ, మార్చి 8. జనతా హౌసింగ్ స్కీము పేరుతో పేదప్రజలకు తక్కువధరలో యిళ్లుకట్టించి యిస్తామని వందా వందా వసూలుచేసి గోవిందా అన్నాడు దయానందం. ఈ సంగతి ఆ అమాయకులకు తెలీదు. వాళ్ళు దగ్గర వసూలుచేసిన మొత్తంకూడా ఏం తక్కువకాదు. ఒకటీ రెండూ వందలు అంతకన్నాకాదు— ఐదులక్షలు. ఈ దయానందం సంగతి కనిపెట్టిన మలొక మహానుభావుడు ఈ అయిదు లక్షలూ దయానందానికి అందకుండా పట్టుకొని పరారీ అయ్యాడు. ఎవరా మహానుభావుడు? ఇంత తెలివైన దయానందం దగ్గర అంత గిమ్మిక్కు ఎలా చేయగలిగాడు? —వివరాలకు 'కథానాయకుడు' చిత్రం చూడండి. (వ్యా. ప్ర.)

ఆంధ్రా సిమెంట్ కంపెనీ లిమిటెడ్
విజయవాడ-3, ఆంధ్రప్రదేశ్
ధృఢత్వానికి మన్నికకు శేషత వహించిన
ప్రఖ్యాత 'దుర్గా' సిమెంటు ఉత్పత్తి దారులు
*చిత్తూరు *అనంతపూరు *కడప *కర్నూలు జిల్లాలు
మరియు మైసూరు రాష్ట్రంలో తమ సిమెంటుకు
స్టాకిస్టులు కావలెను.
ప్రస్తుత వ్యాపార పూర్తి వివరములతో దరఖాస్తు చేయండి

పాలరంకోసం అనేక రకాల మంతనాలు జరిగి, విఫలం అయినాయి. అటువంటి సందర్భంలో ఈ "తుదియత్నం" సాగుతున్న తీరును గురించి వివరించడం కేంద్ర మంత్రి ధర్మం అవునా, కాదా? ఎందుచేతనంటే ఈ వివాదాన్ని పరిష్కరించ కృషి సలిపిస్తే, ఒక ట్రిబ్యునల్ కాకుండా ట్రిబ్యునల్‌లకా అన్నతగాదా వచ్చిన తరువాత ఈ "తుది ప్రయత్నం" విషయం ప్రస్తావించబడటం మూలంగా ఇన్ని ప్రశ్నలు అడిగవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది.

మైసూరు ప్రభుత్వం గోదావరి నీళ్ళలో తనకు వాటా ఉన్న ధోరణిని వ్యక్తం చేస్తున్నది. గోదావరి నీళ్ళను తెచ్చి కృష్ణలో పోసి ఏర్పాటుతో, కృష్ణ జలాలను పంచాలని కృష్ణా జలాలలో తనకు పెద్ద వాటా పెట్టాలని అంటున్న పద్ధతికూడా గోచరిస్తున్నది. ఇందుకు ఆ రాష్ట్రం ఏమి వాదం అయినా చేయవచ్చు. కాని దక్షిణ దేశంలో అధికమైన అనావృష్టి ప్రాంతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నదన్న విషయాన్ని అక్కడి ఎవరూ నిర్మూలించకూడదు. అంతేగాక, పూర్వపు ఒప్పందాలకు భంగకరిగా కూడా ఏమి జరిగినా అదిఅన్యాయాన్ని చేయడమే అవుతుంది. అటువంటి అన్యాయం చేయడమే కృష్ణా, గోదావరి జలాలను ఏక నదీ జలాలు అయినట్లు భావించడం కూడాను.

ఈ నదుల జలాలకు సంబంధించినంతవరకు కేంద్ర ప్రభుత్వం సమదృష్టితో వ్యవహరించవలసిం అవసరం ఉంది. ఏ [illegible] ఏ రాష్ట్రాలకు సంబంధం [illegible] కూలత వ్యక్తం చేసింది.

పార్టీకి ప్రాతిపదికగా విభాగంగా ప్రతి నియోజకవర్గానికి ఒక సంఘం చొప్పునవుండాలని, వాటికింద పెక్కు "బూత్‌సంఘాలు" ఉండాలని శ్రీ ఎస్. కె. పాటిల్ నాయకత్వాన గల ఈ పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫార్సు చేస్తున్నది. ఈ బూత్ సంఘాలకు ఎన్నికల్లో పోలింగ్ బూత్‌లకుగల ప్రాదేశికపరిధి ఉంటుంది.

కాంగ్రెస్‌కు యిప్పుడు "బ్లాక్‌సంఘాలు" ప్రాతిపదిక విభాగాలుగా వుంటున్నాయి.

పునర్వ్యవస్థీకరణ సంఘం రెండురోజులుగా జరుపుతున్న సమావేశం నిన్న ముగిసింది. కాంగ్రెస్‌పార్టీ మౌలిక స్వరూపంలో పైమార్పులు జరగాలని సంఘం నిర్ణయించినప్పటికీ, కార్యవర్గానికి సమర్పించే నిమిత్తం తన నివేదికను సంఘం నిన్న ఖరారు చేయలేకపోయింది.

నివేదికను ఖరారు చేసే ముందు కొన్ని అంశాలపై యింకా చర్చ జరుపవలసి వున్నదని సంఘం అభిప్రాయపడింది.

సంఘం కన్వీనర్ శ్రీ టి. మణిమోహన్ విలేఖరులడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఎ. ఐ. సి. సి. అక్టోబరు సమావేశంలో పరిశీలనకు వీలుగా నివేదికను సకాలంలో సమర్పించడానికి సంఘం శాయశక్తులా కృషి చేయుగలదని తెలిపారు.

దొంగ సభ్యత్వాలను నివారించడానికొరకు, ప్రాథమిక సభ్యత్వాలను ప్రస్తుతంగలవార్షికరుసుము 25 పైసలనుండి, రెండు సంవత్సరాలకు రూపాయికి పెంచాలని సంఘం కోరింది.

క్రియాశీలక సభ్యత్వం పొందడానికి 50 మంది ప్రాథమిక సభ్యులను చేర్చడం నిబంధన కారాదని క్రియాశీలక సభ్యుడు ప్రస్తుతం పార్టీకిసాలీనా చెల్లించే రూపాయురుసుమును పది రూపాయలకు పెంచాలని సంఘంసిఫార్సు చేయనున్నది.

కాంగ్రెస్, భారతజాతీయ కాంగ్రెస్ యూనియన్ కాంగ్రెస్ మరింతసన్నిహితంగా పని చేయాలని సంఘం వాంఛిస్తున్నది. ఈ సాన్నిహిత్యం [illegible] సమస్యయం [illegible] కాంగ్రెస్‌పై దుష్ప్రభావం పడింది. ఎన్నికలలో పోటీచేయడానికి పార్టీ టికెట్లు యివ్వబడని కారణాన జి. ఎస్. టి. యు. సి. నాయకులలగంతుమ్మటలుకావడం, కాంగ్రెస్‌కు పోటీలు పెట్టడం, కాంగ్రెసేతర అభ్యర్థులను బలపర్చడం జరిగింది. ఈ కారణంవల్ల ఈ సమన్వయ సాధనకు సంఘం ప్రత్యేక ప్రాధాన్యం యివ్వవలసివున్నది.

—:o:—

వివాహం

విజయవాడ, మార్చి 8. విజయవాడ వాణిజ్య, పరిశ్రమల మండలి ఉపాధ్యక్షుడు శ్రీ కన్యకాపరమేశ్వరి అప్పనపల్లి సంఘం ప్రధాన కార్యదర్శి, ప్రముఖ వస్త్రవ్యాపారి శ్రీ గంధర్వక్ష్మణస్వామి జ్యేష్ఠకుమారుడు వి. రామకోటి [illegible] పెద్దాపురం వాస్తవ్యులు శ్రీ రాంవేంకటేశ్వరరావుగారి ద్వితీయపుత్రి వి. సా. సూర్యకుమారికి ఈ నెల 6వ తేదీ కన్యాదాన గృహంలో వివాహం జరిగింది.

ఈ సందర్భమున శ్రీ లక్ష్మణస్వామి 6వ తేదీ రాత్రి విజయవాడ కన్యకాపరమేశ్వరి సత్రములో విందు చేశారు. పలువురు పురప్రముఖులు, పత్రికా విలేకరులు వధూవరులను ఆశీర్వదించారు.

విడిపోయిన పందనం తిరిగి అపోలో. 9 చేరిక

మానవుని చంద్రమండలయాత్రను సుగమం చేయడానికి అమెరికా కృషి సఫలం

హ్యూస్టన్, టెక్సాస్, మార్చి 8. అమెరికన్ వ్యోమగాములు జేమ్స్ మెక్‌డివిట్, రస్సెల్ స్కైవికార్ట్‌లు చంద్రమండల యాత్రా శకటం (మందనం)లో విన్యాసాలు జరిపి నిన్న విజయవంతంగా అపోలో—9 రోదసి నౌకలోని చోదిత విభాగంలోకి చేరుకున్నారు.

ఆ విభాగంవారు చంద్రమండలంపై దిగడానికి సంబంధించి రోదసిలో తొలి ప్రయోగాత్మక విన్యాసాన్ని విజయవంతంగా పూర్తి చేశారు.

చంద్రమండల యాత్రాశకటం చక్కగా పనిచేసి భారతీయ కాలమానం ప్రకారం శనివారం 3 గంటలకు 3680 మైళ్ళ ఎత్తున అపోలో—9ని కలుసుకొన్నది.

ఇద్దరు వ్యోమగాములు మొత్తం 12 గంటలసేపు ఆ శకటంలో వుండి రోదసిలో ప్రయాణం చేశారు. ఈ 12 గంటలసేపు అపోలో—9 నౌకను బిలో యాత్రికులయిన డేవిడ్‌స్కాట్ పడిపోలు.

మంగళవారం వ్యోమగాముల పది రోజుల రోదసియాత్రలో అతికష్టమైన ఒకపూర్తి అయింది.

చంద్రమండలంమీదుగా సంచరించేటప్పు తొలి మానవులు తిరిగి భూమిమీదకు రావడం కోసం రోదసిలో జరుగవలసిన పద్ధతిని రిహార్సల్ చేయడం అదొకటి ఉద్దేశించిన పద్ధతిని రిహార్సల్ చేయడం అదొకటి ఉద్దేశం. అందులో భాగంగానే అతీతమైన ఈ అనుసంధాన చర్యను (చంద్రమండలంయాత్రాశకటం అపోలో—9ని కలుసుకోవడం రెండు దశలుగా అనులు జరిపారు. మొదటి దశలో రోదసిలో పాంకేతిక స్థితిలో రెండు కలుసుకోవడం రెండవ దశలో రెండూ అనుబంధించబడడం జరిగాయి.

యిలా జరిగిన తీరుపట్ల వాస అధికారులు సంతృప్తిని ప్రకటించారు.

హ్యూస్టన్, స్కైవికార్ట్‌లు చంద్రమండల యాత్రాశకటంలో సుంచి అపోలో—9 చోదిత విభాగంలోపికి ప్రవేశించడానికి ముందు పలో గంటన్నర సేపు శకటలో గడుపవలసి వచ్చింది. శకటంలోని యంత్రాలను చివరి సారిగా తనిఖీ చేయడంకోసం యిలా చేశారు. తాము చలా అలసి పోయామని, ఆకలితో వున్నామని వారు అన్నారు. వేసు మూడు రోజులపాటు పడుకోబడాలని అని హ్యూస్టన్ కంట్రోలింగ్ కేంద్రానికి తెలిపారు.

పది రోజుల యాత్రలోని మిగతా కాలాన్ని రోదసివాతావరణంలో ప్రయోగాలకోసం ఉద్దేశించారు.

అపోలో—9 యాత్ర ప్రధాన లక్ష్యాన్ని 10వ రోజుతోనే, వి. వి. [illegible] (ఏలూరు) టి. శివరావు (కాకినాడ)ను 424—327 పాయింట్లతోను, ఎస్. సుబ్బారావు (రాజమండ్రి) కె. రాములు (సికింద్రాబాద్)ను 644—262 పాయింట్లతోను ఓడించారు.

స్టూకర్ పోటీలో ఎస్. నరసింహారావు (రాజమండ్రి), ఎ. రామమూర్తి (కాకినాడ)ను 57—27, 79—26 స్కోరులతో, బి. హెచ్. సీతారామయ్య (కాకినాడ), కె. వెంకటేశ్వరరావు (కాకినాడ) 39—30, 55—25 స్కోరులతో, వి. సి. రామలింగం (కాకినాడ) ఎన్. బ్రహ్మాణ్యం (గుంటూరు)ను 38—26 56—13 స్కోరులతోను, ఎస్. ఎస్. శాస్త్రి (కాకినాడ) ఎస్. సాల్వదార్ (సికింద్రాబాద్)ను 24—83, 68—39, 54—37 స్కోరులతోను డిసెల్వా (సికింద్రాబాద్) బి. హెచ్. సీతారామయ్య (కాకినాడ)ను 49—10, 64—16 స్కోరులతోను ఓడించారు. (వ్య. వి.)

విజయవాడ 4వ టౌన్ పోలీసు స్టేషన్ ఏర్పాటు

విజయవాడ, మార్చి 8. విజయవాడ నాల్గవ టౌన్ పోలీసు స్టేషన్‌ను విజయవాడ నమూనా భవనంలోనుంచి దాసరివారి వీధిలోని తాతినేని సూర్యనారాయణగారి భవనంలోకి మార్చారు.

ఆంధ్రనుంచి వెళ్ళిన పరిశ్రమల దరఖాస్తులు

కేంద్ర ప్రభుత్వంచే నూటికి 90 నిరాకరణ

హైదరాబాదు, మార్చి 8 : 1966—68 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమలు స్థాపించడానికి సంబంధించిన కేంద్రం అనుమతి కోరుతూ పంపిన దరఖాస్తులలో నూటికి 90 నిరాకరింపబడినవని రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ గురుమూర్తి నిన్న శాసనసభలో చెప్పారు.

అనుబంధ ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఈ దరఖాస్తులు నిరాకరించబడిందీ కారణాలు వివరిస్తూ శాసన సభకు పత్రం సమర్పించగలనని మంత్రి వాగ్దానం చేశారు.

అమెరికాలో నివసిస్తున్న ఒక ఆంధ్ర పారిశ్రామికుడు 280 లక్షల పెట్టుబడితో హైదరాబాదులో పరిశ్రమను నెలకొల్ప నెలకు 12 హెక్టార్ల విమానాలు తయారు చేయగలనని అందుకు అనుమతి కోరుతూ పంపిన దరఖాస్తు కూడా నిరాకరింపబడింది.

ఆంధ్ర పారిశ్రామిక కార్పొరేషన్ పంపిన దరఖాస్తులు కూడా నిరాకరింపబడినాయి.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పరిశ్రమల నెలకొల్పడానికి సంబంధించిన దరఖాస్తులు ప్రస్తుతం కేంద్ర పరిశీలనలో ఉన్నవి. అనేక సుంది పారిశ్రామికులు కొత్త పరిశ్రమల నెలకొల్పడానికి హైదరాబాదునే అనువైన స్థలంగా పేర్కొంటున్నారు.

బాధ్యతలను నిర్వహించాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని చెప్పారు.

కేవలం ఉద్యోగాలలో ఆసంతృప్తి పొదని, సోషలిస్టు సమాజం నిర్మాణం అయినప్పుడే అసంతృప్తి పోతుందని పేద ప్రజలను దగ్గరకుతీసి, ఆదరించి, వారి అభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.

పర్యటన విషయంలో తమదు క్రమశిక్షణఎంతైనా అవసరమని ఆయన చెప్పారు. శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం శాశ్వతంగా వుంటుందని ఎవ్వరూ అనరని, అది జరిగేది కాదని చెబుతూ, కాని బ్రహ్మానందరెడ్డి హయాంలో ఆంధ్ర, తెలంగాణా ప్రజల మధ్య గాడమైన మైత్రి సంపాదించడానికి ఎటువంటి చర్యలు తీసుకున్నట్లయితే అయన పరిపాలన శాశ్వతంగా స్థాపింపబడుతుందని ఆయన పేర్కొన్నారు.

మహారాష్ట్ర-మైసూర్ సరిహద్దు వివాదం కొనసాగే సూచన

కాంగ్రెస్ కాగంసగ్గ్ర్ వాయిదాఫలితం

ఈ తెలంగాణా ఉద్యమానికి రాజకీయ [illegible]



ఒక చిత్రములో ప్లాస్టిక్ సంచీ వున్నది. మరియొక దానిలో అసలు సంచీ వున్నది వున్నాయి. ఏవి అసలు? ఏవి నకలు
"దక్షిణ భారత సంస్థలు ఇండియా రిప్రజెంటేటివ్ ఇంక్"

మీరు ఏది అసలైనదో చెప్పగలరా?

ఒక మంచి ఉత్పత్తికి త్వరలోనే నకలీ ఉత్పత్తి చేయబడుతుంది. ఒక్కొక్కప్పుడు నకలీ వస్తువు అసలు ఉత్పత్తిలాగ కనబడుతుంది.

కిర్లోస్కర్ 5 హార్స్ పవర్/ఎవి 1 డీసెల్ ఎంజిన్‌కు రంగు, ఆకారము, సైజు మరియు పై డిజైన్‌కు ఎల్లప్పుడు నకలు తయారుచేయబడుతోంది. అయితే, కిర్లోస్కర్ ఎవి 1కు నాణ్యత, విశ్వాసనీయత, మరియు సమర్థతతో పనిచేయుట, మొదలగు ప్రమాణములు కలవు. అందువలన నకలీదారులు, దానికి సరిసమానంగా ఎప్పుడూ చేయలేరు.

కిర్లోస్కర్ ఎవి 1, వ్యవసాయము మరియు పరిశ్రమ మొదలగు వివిధ ఉపయోగములకు అనువుగా వుండే 'మల్టీ-పర్పస్' డీసెల్ ఎంజిన్.

దృఢత్వము, ఆధారనీయత, పొదుపుతనము, చాలాకాలం మన్నిక మరియు నిరంతరము తృప్తికరంగా పని చేయుటలో దానికి అదే సాటిమైనది. ఇంతేగాక, అది సత్వరం ఇచ్చే, ఖచ్చితమైన ప్రమాణములు గల, కిర్లోస్కర్‌వారి, అమ్మకం తరువాత సర్వీసు సదుపాయం గలది.



TOM & BAY/KO-3/69 TEL



అసలైన కిరోస్కర్ ఎవి 1-5 హార్స్ పవర్ ఎంజిన్‌ను కొనండి. ఎప్పుడు దాని నకలు దానంత బాగుండదు!

కిర్లోస్కర్ ఆయిల్ ఎంజిన్స్ లి., ఎల్ఫిన్‌స్టన్ రోడ్, కర్కీ, పూనా-3 (ఇండియా)

మద్రాసు శాసనసభనుండి కాంగ్రెసు ప్రతిపక్షం వాకౌట్

మంత్రి క్షమాపణ చెప్పనందుకు రసన

మద్రాసు, మార్చి 8: శాసనసభలో ప్రతిపక్ష నాయకుని హోదాను గురించి తప్పు సమాచారం అందజేసినందుకు తమిళనాడు రవాణా మంత్రి శ్రీ అదితనార్ విచారం వ్యక్తం చేయనందున నిరసనగా కాంగ్రెస్ ప్రతిపక్ష సభ్యులు నిన్న సభ నుండి బయటకు వెళ్ళిపోయారు.

కాంగ్రెస్ ప్రతిపక్షనాయకుడు ఒక ప్రకటన చేస్తూ, శాసన సభా నిబంధనలలో ప్రతిపక్ష నాయకుని హోదానుగురించి ఏమి ప్రస్తావనలేదని రవాణా మంత్రి శ్రీ అదితనార్ పేర్కొన్నారనీ, అంటే ఆయన తాము చెప్పిన దానిని తరువాత దిద్దుకున్నారు గాని, మొదట సభవారిని తప్పుదోవపట్టించినందుకు విచారం వ్యక్తం చేయలేదని శ్రీ కురుతిరామన్ అన్నారు. అనేకసార్లు స్పష్టీకరణ అన్నాదుర్లై సభవారికి హాయిగా క్షమాపణ చెప్పిన సంఘటనలు వున్నవని కూడా ప్రతిపక్ష నాయకుడు పేర్కొన్నారు.

ఇదివరకే ముగిసిన వివాదాన్ని ప్రతిపక్ష నాయకుడు యిప్పుడు తిరుగదోడుతున్నారని ఆర్థికమంత్రి శ్రీ నెదిలింగమ్ అన్నారు. సభగౌరవానికిభంగం కలుగలేదు కాబట్టి ఎవరూ క్షమాపణ చెప్పుకొనవలసిన అవసరంలేదు, కాంగ్రెసు పార్టీ కయ్యానికి కాలుదువ్వుతున్నది [illegible] శ్రీ నెదిలింగమ్ విమర్శించారు.

శ్రీ కురితిరామన్ చెప్పిన దానిని స్వతంత్ర పార్టీ సభ్యుడు శ్రీ అతిమూలం బలపర్చారు.

మంత్రి చెప్పినదానిని తిరిగి దిద్దుకోవటానికి ఆయనకు హక్కువున్నదనీ, క్షమాపణ చెప్పుకొనాలని మంత్రిని బలవంతపెట్టే అధికారం తమకు లేదనీ శాసన సభాపతి శ్రీ గోవిందన్ పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కయ్యానికి కాలుదువ్వుతున్నదని శ్రీ నెదిలింగమ్ చేసిన వ్యాఖ్యానాన్ని శ్రీ కురితిరామన్ తిరిగి నిరసించారు.

అప్పుడు శ్రీ నెదిలింగమ్ ఒక పాయింట్ ఆఫ్‌ఆర్డర్ లేవనెత్తుతూ, ముగిసిపోయిన ఒక అంశాన్ని తిరిగి ప్రస్తావించటం ద్వారా సభా గౌరవాన్ని పాడుచేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నదనీ, దానినిసభాహక్కులసంఘానికి నివేదించాలని వాదించారు.

ఇంతటిలో యీ అంశంపై వాదోపవాదాలు విరమించవలసిందిగా సభాపతి ఉభయ పక్షాలకు విజ్ఞప్తి చేస్తూ, మంత్రి తరుపున పరిదిద్దుకున్నారా కాబట్టి [illegible] సంతృప్తి చెందాలని కాంగ్రెస్ సభ్యులకు సలహా యిచ్చారు.

అంతట మంత్రి క్షమాపణ చెప్పుకొనందుకు నిరసనగా కాంగ్రెస్ సభ్యులు సభ నుండి బయటకు వెళ్ళారు.

దినఫలం

మేషరాశివ్యాపారాలకు. మార్చి 9 ఆదివారం — తిథి మంచిదికాదు. రాత్రి గం 8.45 వరకు నక్షత్రం మంచిది కాదు. తరువాత మంచిది. 10 సోమవారం — తిథి మంచిది. సాయంత్రం గం 7.30 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు.

ప్రయాణాలకు. మార్చి 9 ఆదివారం తిథి మంచిదికాదు. రాత్రి గం 8.45 వరకు నక్షత్రం మంచిదికాదు. (ఉత్పాతయోగం మంచిది కాదు. తరువాత మంచిది. మృత్యుయోగం మంచిదికాదు. 10 సోమవారం తిథిమంచిది. సాయంత్రం గం 7.30 వరకు నక్షత్రం మంచిది. (మానసయోగం మంచిది. తరువాత సామాన్యం(పద్మయోగం మంచిది.

(పర్జ్య సమయం, దుర్ముహూర్తమంతా మంచివికావు.)

జన్మదినఫలం. మార్చి 9.— ఈసంవత్సరం ప్రారంభంలో వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉండవుకాని తరువాత అనుకూలంగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరగడం వలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది. పాటవారితో మాట పట్టింపులు తావు. సహనములో కూడిన వ్యవహారాలు మొత్తం మీద లాభిస్తాయి. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు శ్రమపడి కృతార్థులు కాగలరు.

9.3.1969 ఆదివారం

ఆ. సం. 1890 ఫాల్గుణమాసం—18

మేషం

మీరుచేయవలసిన ముఖ్యమైన పనులు ఈదినం పూర్తిచేయడం సంభవిస్తుంది. ప్రయాణాల్లో ప్రయాస అధికంగా ఉంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. అశ్విని నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం వలన యిబ్బందికలుగుతుంది. అధిక వ్యయం జరుగుతుంది. శేష్టానక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

ధనుస్సు

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరు వరకు నిలువదు. ముఖ్యమైన పనులు వాయిదా వేయడం మంచిది. సంతానానికి సౌఖ్య సంతోషాలు అభివృద్ధిస్తాయి. మూలానక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

మీకంటే పెద్దవారుకూడా తప్పు పట్టకుండా మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సూటిగా విషయాలను చెప్పకోలేరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసుకోలేరు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉంటుంది.

కుంభం

మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఆశ్లేషనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మీనం

ఈదినం మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సూటిగా విషయాలను చెప్పకోలేరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసుకోలేరు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉంటుంది.

మిథునం

ఈదినం మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సూటిగా విషయాలను చెప్పకోలేరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసుకోలేరు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉంటుంది.

కర్కాటకం

మీరు ఎంతగానో ఆశించిన వ్యవహారాల్లో ఫలితం సామాన్యంగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఆశ్లేషనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

సింహం

వ్యాపారంలో అనుకూలమైన పరిస్థితులు వింటారు. రాజకీయ వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. విందువినోదాల్లో పాల్గొంటారు. మఘానక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

వ్యాపారంలో ప్రయోజనకరమైన సంభాషణలు జరుపుతారు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అభకార్యాల విషయంలో అభివృద్ధి సాధించగలరు. పూర్వాషాఢనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

తుల

ఈ దినం మీ కార్యక్రమాలు అనుకూలంగా నెరవేరతాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. ప్రయాణాలు చేస్తారు. విశాఖనక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృశ్చికం

ఇం [illegible] గా ఉన్న వ్యవహారాల్లోని కొత్త సమస్యలు తలెత్తగలవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యెదురవుతాయి. అధిక వ్యయం జరుగుతుంది. జ్యేష్టానక్షత్ర జాతకులకు మాత్రం కొంచెం బాగా ఉంటుంది.

ధనుస్సు

ఏ వ్యవహారంలోను ఆరంభంలో కనుపించిన అనుకూలత ఆఖరు వరకు నిలువదు. ముఖ్యమైన పనులు వాయిదా వేయడం మంచిది. సంతానానికి సౌఖ్య సంతోషాలు అభివృద్ధిస్తాయి. మూలానక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

మీకంటే పెద్దవారుకూడా తప్పు పట్టకుండా మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సూటిగా విషయాలను చెప్పకోలేరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. బంధుమిత్రులను కలుసుకోలేరు. పునర్వసూ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉంటుంది.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Radhakrishna at the Andhra Patrika Press, Gadhinagar, Vijayawada-3. Editor : S. Sambhu Prasad Phone : Vijayawada 5667 & 5226.